క్లుప్తంగా

నివాళి..



నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కోరం, మాజీ మంత్రి దామోదర్‌రెడ్డి, నాయకులు

కామేపల్లి: కాంగ్రెస్ నాయకుడు మద్దినేని అనంతరామయ్య మృతి పార్టీకి తీరని లోటని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి అన్నారు. గురువారం తాళ్లగూడెంలో అనంతరామయ్య దశదిన కార్యక్రమానికి వారు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, టీపీసీసీ రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, మండలాధ్యక్షుడు గింజల నరసింహారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పుచ్చకాయల వీరభద్రం, ధనియాకుల హన్మంతరావు, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, నల్లమోతు లక్ష్మయ్య, మద్దినేని రమేస్‌బాబు, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో చేర్పిస్తే ప్రోత్సాహకాలు



సైకిళ్లు పంపిణీ చేస్తున్న ఎంఈఓ చలపతిరావు

నేలకొండపల్లి: ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించే వారికి ప్రోత్సాహకాలు అందిస్తామని పీయంఆర్ ట్రస్ట్ సభ్యులు, మండల మాజీ విద్యాశాఖాధికారి పురుషోత్తమ్‌రావు సూచించారు. మండలంలోని బైరవునిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ట్రస్టు నుంచి ఆరుగురికి ఎంఈఓ బాలిన చలపతిరావు గురువారం సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పాఠశాలలో చేర్పించిన వారికి రూ.500 నగదును, అదే విధంగా పక్క గ్రామం వారిని చేర్పించిన వారికి సైకిల్ కూడా అందిస్తామన్నారు. నిర్వాహకులు మరియు ప్రసాద్, ప్రగతి, హెచ్‌ఎం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు డైరీలు, నోటు పుస్తకాలు పంపిణీ

కూసుమంచి: మండలంలోని చేగొమ్మ ఉన్నత పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన లయన్స్ క్లబ్ ఖమ్మం ప్రెసిడెంట్ డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, డాక్టర్ శ్రీదేవి అందజేసిన డైరీలు, నోటు పుస్తకాలను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాయల వీరస్వామి, హెచ్‌ఎం రాధాకృష్ణ, లయన్స్ క్లబ్ ప్రతినిధులు డీసీపీ రావు, శ్రీరామ్, గోవిందరావు, విశ్వేశ్వరరావు, నాగేశ్వరరావు, హుస్సేన్, వెంకయ్య, రిటైర్డ్ తహసీల్దార్ దర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళలతోనే ఆరోగ్యవంతమైన సమాజం

నేలకొండపల్లి: ఆరోగ్య వంతమైన సమాజం మహిళలతోనే సాధ్యమని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య అన్నారు. నేలకొండపల్లి సెక్టార్ స్థాయిలో అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాసోత్సవాల కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో గురువారం సామూహిక అన్నప్రాసన, సీమంతాలు, అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ బి.సరస్వతి, సూపర్‌వైజర్స్ పి.నాగమణి, పార్వతి, లక్ష్మీకుమారి, వైద్యాధికారి, ఏఎన్‌యంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీ టీచర్లు, గర్భిణులు, తదితరులు పాల్గొన్నారు.

వీల్‌చైర్ వితరణ



తిరుమలాయపాలెం: విధి నిర్వహణలోజరిగిన ప్రమాదంలో నడవలేని స్థితిలో ఉన్న మండలంలోని సుబ్లేడు గ్రామానికి చెందిన మిషన్ భగీరథ కార్మికుడు కూరపాటి వెంకటరత్నంకు తోటి కార్మికులు గురువారం వీల్‌చైర్ వితరణగా అందించారు. వెంకటరత్నం పరిస్థితిని మహబూబాబాద్ జిల్లా కురవికి చెందిన రఘుకి తెలపగా అతని ద్వారా వీల్‌చైర్‌ను వెంకటరత్నంకు అందించారు. ఏజీఎం సతీష్, సీనియర్ ఇంజనీర్ సందీప్ సూపర్‌వైజర్ తిరుమల రెడ్డి, శ్రీకాంత్, రాము, సంతోష్ సిబ్బంది పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	దేవర- పార్ట్1
వినోద	దేవర- పార్ట్1
సాయిరాం	దేవర- పార్ట్1
ఆదిత్య	దేవర- పార్ట్1
శ్రీనివాస	దేవర- పార్ట్1

- ఖమ్మం గాంధీచౌక్

వరదతో వీధిన పడి..

చిన్నాభిన్నమైన వీధి వ్యాపారులు, కూలీల బతుకులు

- తోపుడు బండ్లు కొట్టుకుపోయి, మరమ్మతులకు గురై అవస్థలు
- ఉపాధిలేక విలవిల్లాడుతున్న వైనం



మరమ్మతులకు నోచుకోని తోపుడు బండి

ఖమ్మంరూరల్: మున్నేటి వరద ప్రళయం వీధి వ్యాపారాలు, కూలీనాలీ చేసుకొని బతుకులీడుస్తున్న వారిని చిన్నాభిన్నం చేసింది. ఉన్నట్టుండి వరద ఇళ్లను ముంచెత్తడంతో ఇంట్లో వస్తువులను ఏమీ తీసుకోకుండానే కట్టుబట్టలతో బతుకు జీవుడా అంటూ పిల్లాపాపలతో బయటకు వెళ్లి ప్రాణాలు దక్కించుకుని ప్రభుత్వం ఏర్పాటు చేసిన శిబిరాల్లో తలదాచుకుని ఇళ్లకు తిరిగి వచ్చారు. అయితే చేతిలో చిల్లిగవ్వలేక, చేయడానికి పనిలేకపోవడం, ఉన్న ఆధారమైన తోపుడు బండ్లు వరదలకు కొట్టుకుపోవడంతో ఇప్పుడు ఏం పని చేయాలో తెలియక భవిష్యత్‌ను తలచుకుని కన్నీటి పర్యంతమవుతున్నారు. ప్రభుత్వం చేసిన సాయం కొందరికే అందడంతో, సాయమందని వారి బాధలు వర్ణాణాతీతం. ఇప్పటికీ బాధితులు దాతలిచ్చే సరుకులతో కడుపు నింపుకుంటుండటం వరద బాధిత ప్రాంతాల్లో దర్శనమివ్వడం గమనార్హం.

జీవనాధారం కోల్పోయి..

మండలంలోని జలగంగనర్, నాయుడుపేట, పెద తండా, రాజీవ్‌గృహకల్పలలో కొందరు తోపుడు బండ్ల సాయంతో టిఫిన్లు, పండ్లు, కూరగాయలు అమ్మడం లాంటి చిరు వ్యాపారాలు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. మరికొందరు కూలీనాలీ పనులు చేస్తున్నారు. అయితే వరద ప్రభావం వీరందరి జీవనోపాధిపై పడింది. వరదల్లో వీధి వ్యాపారులకు చెందిన తోపుడు బండ్లు, కొట్టుకుపోవడం, కొన్ని మరమ్మతులకు గురయ్యాయి. దీంతో ఉన్న కుటుంబ జీవనాధారమైన తోపుడుబండ్లు లేకపోవడంతో చేసే పనిలేక వీధి వ్యాపారులు దిక్కులు చూస్తున్నారు. వ్యాపారం చేద్దామంటే పెట్టుబడికి డబ్బులు లేక, కొత్త బండ్లు కొనడానికి కూడా చేతిలో నయా పైసా లేక వారు నానా అవస్థలు పడుతున్నారు.

రుణాలు అందించాలని వేడుకోలు

తోపుడు బండ్లు కోల్పోయిన వారికి కేంద్ర ప్రభుత్వం చిరు వ్యాపారులకిచ్చే ముద్ర రుణాలను అందించాలని బాధితులు కోరుతున్నారు. దీనితోడు రాష్ట్ర ప్రభుత్వం కూడా చిరు వ్యాపారులకు ఆర్థికంగా సాయం చేసి ఆదుకోవాలని బాధితులు కోరుతున్నారు. అలా అయితేనే కొంతవరకు నిలదొక్కుకుంటామని ప్రభుత్వాలు ఈ దిశగా ఆలోచించి రుణాలిచ్చి తమ బతుకులను గాడిన పడేయాలని వరద బాధితులు కోరుతున్నారు.

పనులు కరువై ఇళ్ల వద్దనే...

ఇదిలా ఉండగా పై ప్రాంతాలకు చెందిన కొందరు రోజువారి పనులు చేసుకుని కుటుంబాలను సాకుతున్నారు. జలగంనగర్, నాయుడుపేట, పెదతండా ఏరియాల్లో సిమెంట్ బిళ్లలు తయారు చేసే చిన్న ఫ్యాక్టరీల్లో రోజువారీ కూలి పనులకు పై ప్రాంతాలకు చెందిన వారు చాలామంది వెళ్తుంటారు. ఇప్పుడు ఆ సిమెంట్ బిళ్లల తయారీ ఫ్యాక్టరీలను కూడా వరద ముంచెత్తడంతో అందులో పని చేసే వందలాది మంది కూలీలకు పనులు దొరకక రోడ్డున పడ్డారు.

రుణాలు ఇచ్చి ఆదుకోవాలి



పాత తోపుడు బండితో వీధుల్లో తిరుగుతూ జామకాయలు, ఇతర పండ్లు అమ్ముకుంటూ కాలం వెళ్లదీస్తున్నా. అయితే మున్నేటి వరద రావడంతో అన్నీ వదిలేసి కట్టుబట్టలతో బయటకు వెళ్లిపోయా. వరద తగ్గినాక వచ్చి చూసేసామానులతో పాటు, జీవనాధారమైన తోపుడు బండి కూడా కొట్టుకుపోయింది. తోపుడు బండి ఇప్పించి ఆదుకోవాలి.

– పసుపులేటి సావిత్రమ్మ, జలగంనగర్

పని లేక ఇరవై రోజులు..



మున్నేటి వరదలో తాను పనిచేసే సిమెంట్ బిళ్లల తయారీ ఫ్యాక్టరీ మునిగి అందులోని మెషీన్లు తడిసిపోయాయి. దీంతో అన్నం పెట్టే పని ఆగిపోయింది. వరద వచ్చిపోయి ఇరవై రోజులు గడిచింది. అప్పటి నుంచి ఇప్పటి వరకు చేయడానికి పని లేక దాతలు ఇచ్చే నిత్యావసరాలతో పూట గడుస్తోంది. తమను ప్రభుత్వమే ఆదుకోవాలి.

– దుస్సా కనకమ్మ, దినసరి కూలీ, జలగంనగర్

తోపుడు బండి ఇప్పించాలి



తోపుడు బండి చిన్న వ్యాపారం చేసుకుంటూ ఉంటున్నా, ఉన్నట్టుండి వచ్చిన వరదతో తోపుడు బండి వరదలో కొట్టుకుపోయింది. ఉన్న ఒక ఆధారం వరద పాలు అయి ఏ పనీ లేక ఇబ్బంది అవుతోంది. దాతలు ఇచ్చిన సరుకులతోనే బతుకుతున్నాం. ప్రభుత్వం బండి ఇప్పించి ఆదుకోవాలి.

– స్వరూప, నాయుడుపేట

డంపింగ్‌యార్డ్ ఎత్తివేయండి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు, స్థానికులు

ఖమ్మంమయూరిసెంటర్: రాపర్తినగర్ బీసీ కాలనీ వద్ద ఉన్న డంపింగ్‌యార్డ్ వలన ప్రజలు అనారోగ్యాల బారిన పడుతున్నారని, వెంటనే ఇక్కడ వ్యర్థాలు పోయడం నిలుపుదల చేయాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో స్థానికులు గురువారం కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్యకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్, నాయకులు, స్థానికులు సమావేశమయ్యారు. డంపింగ్‌యార్డ్‌తో ఎదురవుతున్న సమస్యలను వివరించారు. 60 డివిజన్ల నుంచి సేకరిస్తున్న వ్యర్థాలు భారీగా పెరిగాయని, ఆ వ్యర్థాలన్నింటిని ఒక చోట పోయడం వలన చుట్టుపక్కల నివాసం ఉండలేని పరిస్థితి ఏర్పడిందని వరించారు. దీనిపై స్పందించిన కమిషనర్ మాట్లాడుతూ.. మూడు నెలలు సమయం ఇవ్వాలని, డంపింగ్‌యార్డ్ సమస్యను పరిష్కరించేందుకు తమ మొదటి ప్రాధాన్యతగా విధించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర కార్యదర్శి ఎస్.కె. జానిమియా, జిల్లా కార్యవర్గసభ్యులు పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, జిల్లా నాయకులు బోడ వీరన్న, నిర్మల, గాదె లక్ష్మినారాయణ, కంకణాల బాబు, సోమయ్య, బానోత్ చందర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మేయర్‌తో సమావేశం..

డంపింగ్‌యార్డ్ సమస్యపై కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య మేయర్ పునుకొల్లు నీరజతో సమావేశమయ్యారు. డంపింగ్‌యార్డ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించేందుకు వ్యర్థాల సెగ్రిగేషన్‌తో పాటు ఏ రోజు వ్యర్థాలను ఆ రోజే బయటకు తరలించే సంస్థల ప్రతినిధులతో త్వరితగతిన సమావేశం కావాలని మేయర్ సూచించారు. అనంతరం డంపింగ్‌యార్డ్‌ను కమిషనర్ సందర్శించి సిబ్బందికి పలు సూచనలు చేశారు.

వరద బాధితులకు సాయం

ఖమ్మం మామిళ్లగూడెం: మున్నేరు వరద బాధిత పద్మశాలీలకు అభ్యుదయ పద్మశాలీ సంఘం ఆధ్వర్యంలో గురువారం డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్ ఆర్థికసాయం అందజేశారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ రూ.5,000లు, జంగిరాల విజయశాంతి రూ.5,000, గజేంద్రుల నాగేశ్వరావు రూ.5,000, గుంటి నరేష్ రూ.5,000, గుండ్ల వీరభద్రం రూ.5,000, చేనగంటి గోవర్ధన్ రూ.5,000, ఉదారి మాధవి రూ.3,000, శంకర్‌రావు రూ.3,000, కిరణ్ రూ.3,000, నరసింహరావు రూ.2,000, మల్కా సురేష్ రూ.2,000 అందజేశారు. కాగా డాక్టర్ విజయలక్ష్మి భోజనాలు ఏర్పాటు చేయగా, తెలంగాణ రాష్ట్ర పద్మశాలీ అధ్యక్షుడు 200 దుప్పట్లు, కుసుమ భిక్షం 20 చీరలు, గుడిమల్ల సూర్యప్రకాశ రావు 20 టవల్స్ అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, గజేంద్రుల నాగేశ్వరరావు, రుద్రభిక్షం, అనాసి రాధాకృష్ణ, తేజ, కిరణ్, శంకర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

కుటుంబ సభ్యులకు అప్పగింత



కుటుంబ సభ్యులకు అప్పగిస్తున్న దృశ్యం

నేలకొండపల్లి: మతిస్థిమితం లేక తిరుగుతున్న వ్యక్తిని మామూలు స్థితికి తీసుకొచ్చి తన కుటుంబానికి గురువారం అప్పగించారు. మండలకేంద్రంలో మతిస్థిమితం లేక తిరుగుతున్న వ్యక్తిని స్థానికులు పోలీసుల సమక్షంలో అన్న ఫౌండేషన్‌కు ఈ ఏడాది మార్చి 26న అప్పగించారు. ప్రస్తుతం సదరు వ్యక్తి కొలుకుని అతని పేరు జెర్రిపోతుల నాగేశ్వరరావు అని అతని స్వస్థలం ఒంగోలు జిల్లాలోని వట్టేపేవ మానిపల్లి అని తెలపడంతో ఫౌండేషన్ వారు అతని చెప్పిన వివరాల ప్రకారం కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. ఈ మేరకు నేలకొండపల్లి వచ్చిన కుటుంబ సభ్యులు, బంధువులకు అతన్ని అప్పగించారు. ఈ కార్యక్రమంలో ఏటుకూరి రామారావు, జెర్రిపోతుల సత్యనారాయణ, చిలకబత్తిన వీరబాబు, కడియాల నరేష్, అబ్దుల్, పచ్చా కృష్ణారావు, కాంతారావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

జ్వరంతో మహిళ మృతి

నేలకొండపల్లి: మండలంలోని సదాశివపురానికి చెందిన బచ్చలకూరి త్రివేణి(35) జ్వరంతో బాధపడుతూ మృతి చెందింది. ఆమె మూడు రోజులుగా జ్వరంతో బాధపడుతుండడంతో ఖమ్మంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడ చికిత్స పొందుతూనే గురువారం మృతి చెందింది.

భూ తగాదాలో వ్యక్తిపై కేసు

ఖమ్మంరూరల్: భూతగాదాలో వ్యక్తిపై రూరల్ పోలీస్‌స్టేషన్‌లో గురువారం కేసు నమోదైంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మంగళగూడెంకు చెందిన వీరెల్లి అప్పారావు అదే గ్రామానికి చెందిన వీరెల్లి సత్యనారాయణ భూమిలోకి బుధవారం అక్రమంగా ప్రవేశించి భూమిని దున్నాడు. దీంతో సత్యనారాయణ ఫిర్యాదు మేరకు అప్పారావుపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌హెచ్ఓ ముష్కరాజు తెలిపారు.

29న 'గువ్వా..గోరింకతో'

ఖమ్మంగాంధీచౌక్: గాయకుడు డాక్టర్ ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం వర్ధంతి సందర్భంగా బాలు యుగళ గీతాంజలిని 'గువ్వా..గోరింకతో' పేరిట ఈ నెల 29 ఆదివారం సాయంత్రం 6 గంటలకు మొగిలి ఎంటర్‌టైన్‌మెంట్స్ ఆధ్వర్యంలో నగరంలోని భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహిస్తున్నట్టు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కళాకారులు, కళాభినులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

హృదయ దినోత్సవం



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ఖమ్మం రాపర్తినగర్: ప్రపంచ హృదయ దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం నగరంలో పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ క్లబ్, ప్రముఖ గుండె నిపుణుల వైద్యుల ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గుండె వైద్య నిపుణులు పేర్ల హర్షతేజ, సుమన్, నందన్‌లు మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరు రోజులో కనీసం 30 నిమిషాలు వ్యాయామం చేయాలన్నారు. వాకర్స్ అసోసియేషన్ సభ్యులు శ్యామ్, దామోదర్ రెడ్డి, మందా వెంకటేశ్వర్లు, దుర్గేష్, మాటేటి రవి, అంబాల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

మీటింగ్ లోపల.. వెయిటింగ్ బయట!



సమావేశ సమయంలో బయట కూర్చున్న ఆర్పీలు

ఖమ్మంమయూరిసెంటర్: సమస్యలు పరిష్కరించాలని తిరిగే వారితో కేఎంసీ కార్యాలయం నిత్యం కిటకిటలాడుతోంది. సాధారణ ప్రజలు, కార్మికులు, సిబ్బందితో నిత్యం రద్దీగా ఉన్న కార్యాలయంలో మెప్మా అధికారుల తీరు కొత్త తలనొప్పులు తీసుకొచ్చిపెడుతుంది. మెప్మా పీడీ బాధ్యతలు తీసుకున్న తర్వాత కొన్ని రోజులుగా అధికారులు ఆర్పీలతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఆర్పీలతో సమావేశాలు నిర్వహించేందుకు అధికారి తనకు కేటాయించిన చాంబర్‌లోనే సమావేశాలు ఏర్పాటు చేస్తుండడంతో చిన్న గదిలో ఆర్పీలు కూర్చునేందుకు కూడా వీలు ఉండడం లేదు. దీంతో సమావేశం నిర్వహించిన ప్రతీసారి పది మంది లోపల కూర్చుంటే మరో ఇరువై.. ముప్పై మంది అధికారి గది బయట నిల్చుంటున్నారు. దీంతో ఆ పక్కనే ఉన్న అసిస్టెంట్ కమిషనర్ వద్ద సమస్యలు విన్నవించుకునేందుకు, అవసరాల కోసం వచ్చే ప్రజలు, కార్మికులు నిలుచునేందుకు కూడా వీలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆర్పీలతో సమావేశాలు నిర్వహించుకునేందుకు కార్యాలయంలో రెండో అంతస్తులో సమావేశ మందిరం ఉన్నా.. మెప్మా అధికారులు కావాలనే కింద సమావేశాలు నిర్వహిస్తూ ఇబ్బందులు సృష్టిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. మెప్మాకు ప్రత్యేక భవనం ఉందని, సమావేశాలు అక్కడ కూడా నిర్వహించుకునే వీలున్నా.. కేఎంసీలో తిష్టవేస్తున్నారని, సాధారణ పౌర సేవలకు అడ్డంకులు సృష్టిస్తున్నారన్న ఆరోపణలూ ఉన్నాయి. అధికారులు కావాలనే చిన్న గదిలో ఆర్పీలను కూర్చోబెట్టి మాట్లాడుతున్నారని, దీంతో ప్రజలు అవస్థలు పడుతున్నారని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

ఏబీసీ సెంటర్‌ను పరిశుభ్రంగా ఉంచాలి



ఉద్యోగులకు సూచనలు చేస్తున్న కమిషనర్

ఖమ్మంమయూరిసెంటర్: యానిమల్ బర్త్ కంట్రోల్ (ఏబీసీ) సెంటర్‌ను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య అన్నారు. ఈ మేరకు గురువారం ఏబీసీ సెంబర్‌ను ఆయన సందర్శించారు. సెంటర్‌లో కుక్కలకు చేస్తున్న శస్త్ర చికిత్సలను పరిశీలించారు. సెంటర్‌లో లైట్లు, ఫ్యాన్‌లు ఏర్పాటు చేయాలని కమిషనర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఏ.సంపత్‌కుమార్, ఈఈ కృష్ణాలాల్ తదితరులు పాల్గొన్నారు.

అమరుల స్ఫూర్తితో ఉద్యమాలు ఉధృతం

తిరుమలాయపాలెం: అమరవీరుల త్యాగాలను, వారు చేసిన పోరాటాలను ఆదర్శంగా తీసుకుని నేటి కార్యకర్తలు ఉద్యమించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని ఎదుళ్లచెరువులో కాంపాటి వీరస్వామి భవన్‌లో జరిగిన పార్టీ గ్రామశాఖ సమావేశంలో మాట్లాడారు. గ్రామశాఖ కార్యదర్శిగా పులకాని వెంకటనర్సయ్యను సహాయ కార్యదర్శిగా కుంట వెంకటేశ్వర్లుని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నాయకులు షేక్ బషీరుద్దీన్, మండల కార్యదర్శి శ్రీను, ఏగినాటి వెంకట్రావు, నాగేశ్వరరావు, ఐద్వా మండల కార్యదర్శి వేగినాటి మంగతాయి, ముత్తయ్య, శ్రీదేవి, సుగుణమ్మ ఉన్నారు.

తలసేమియా చిన్నారుల కోసం రక్తదానం



రక్తదానం చేస్తున్న అభిమానులు

ఖమ్మంవైద్యవిభాగం: జూనియర్ ఎన్టీఆర్ నటించిన దేవర సినిమా శుక్రవారం విడుదలవుతుండడంతో ఎన్టీఆర్ సేవా సమితి ఆధ్వర్యాన తలసేమియా బాధిత చిన్నారుల కోసం అభిమానులు రక్తదానం చేశారు. ఖమ్మంలోని తిరుమల థియేటర్‌లో ఏర్పాటు చేసిన శిబిరంలో వంద మందికి పైగా అభిమానుల రక్తదానం చేయగా ఎన్టీఆర్ సేవా సమితి అధ్యక్షుడు ఎస్ఎస్ఆర్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో శివారెడ్డి, సతీష్, బోస్‌యాదవ్, సామినేని వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలివ్వాలి



మాట్లాడుతున్న రమేష్

ఖమ్మంరూరల్: అర్హులై పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. రమేష్ అన్నారు. గురువారం మండలంలోని వెంకటగిరి, కాచిరాజుగూడెంలలో జరిగిన గ్రామ శాఖల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పేదలు ఇళ్ల స్థలాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, రూరల్ మండలంలోని వెంకటగిరితో పాటు పలు గ్రామాల్లో ప్రభుత్వ భూములున్నాయని, వాటిని పేదలకు పంపిణీ చేసి వారికి ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలన్నారు. ఈ సమావేశంలో సీపీఎం మండల కార్యదర్శి నంద్ర. ప్రసాద్, వెంకటగిరి గ్రామశాఖ కార్యదర్శి దగ్గుపాటి. వైకుంఠం, వి. సుదర్శన్‌రెడ్డి, పి. మోహన్‌రావు, పద్మ, వెంకటరమణ, రాంబాబు, వెంకటేశ్వర్లు, మురళి, నగేష్, పి. సంగయ్య, నంబూరు. వెంకటనారాయణ పాల్గొన్నారు.

జేఏఓగా పదోన్నతి

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం ఎన్పీడీసీఎల్ సర్కిల్ పరిధిలోని ఖమ్మం టౌన్-1 రెవెన్యూ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న ఎం.ప్రసాద్‌కు జూనియర్ అకౌంట్స్ అధికారి(జేఏఓ)గా పదోన్నతి కల్పించి ఖమ్మం సర్కిల్ కార్యాలయానికి బదిలీ చేస్తూ గురువారం ఎస్ఈ సురేందర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ప్రసాద్ గురువారం సర్కిల్ కార్యాలయంలో విధుల్లో చేరారు.

ఐలమ్మ పోరాట స్ఫూర్తి ఆదర్శం



ఖమ్మంమయూరిసెంటర్: ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఖమ్మం సహకారనగర్: టీజీవోస్ ఆధ్వర్యంలో..



నేలకొండపల్లిలో..



ఖమ్మం మామిళ్లగూడెం: గోపినాథ్‌కు సన్మానం..

ఖమ్మంమయూరిసెంటర్: చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పలువురు నాయకులు అన్నారు. ఐలమ్మజయంతి సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పార్టీ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజుతోపాటు నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ చెర్మన్ కూరాకుల నాగభూషణం, అడ్వకేట్ జేఏసీ చైర్మన్ బిచ్చాలా తిరుమల రావు, కార్పొరేటర్లు, దండా జ్యోతి రెడ్డి, మాజీ కార్పొరేటర్ మచ్చ నరేందర్, ఉద్యమకారుడు డోకుపర్తి సుబ్బారావు, అసిఫ్ హమ్మద్, మేకల సుగుణారావు, మాటేటి కిరణ్, మైనారిటీ సెల్ నగర అధ్యక్షుడు షంషుద్దీన్, నగర ప్రచార కార్యదర్శి షకినా, నిరోషా, ఉస్మాన్, వీరేందర్ గౌడ్, వీరభద్రం, వెంకన్న, వసంతు బాబు, తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం సహకారనగర్: తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు నగరంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి, శ్రీనివాస్, ఆయుష్ ప్రకాష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నేలకొండపల్లి: మండల కేంద్రంలో ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మారిశెట్టి వెంకటేశ్వరరావు, గండారపు రామారావు, గుడిమెట్ల శ్రీనివాసరావు, కందికొండ అర్జున్, సీతారాములు, గుగులోత్ స్వామినాయక్ ఉన్నారు.

కూసుమంచి: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి, సిబ్బంది ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

ఖమ్మం మామిళ్లగూడెం: నగరంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ప్రజాసంఘాల ఐక్యవేదిక కార్యాలయంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి డాక్టర్ ఎంఎఫ్ గోపినాథ్‌తో పాటు పలువురిని సత్కరించారు. బీసీ సంక్షేమశాఖ అధికారి జ్యోతి, త్రివేణి, భూక్యా ఉపేందర్‌బాయి, నాయకులు బానోతు భద్రూ నాయక్, నాగయ్య, వీరభద్రం, రవి, కల్పన, జ్యోతి, చందు, లక్ష్మి భవాని, శ్రీదేవి తదితరులు ఉన్నారు.

తిరుమలాయపాలెం: మండల కేంద్రంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో వైద్య సిబ్బంది ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కృపా, ఉషశ్రీ సిబ్బంది సత్యప్రసాద్, కుమారి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కామేపల్లి: మండలంలోని పండితాపురంలో ఐలమ్మ చిత్రపటానికి డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, మాజీ జెడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్ నాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. బానోత్ నరసింహానాయక్, భూక్యా నాగేంద్రబాబు, ప్రసాద్, పుల్లయ్య, మోహన్, చింటూ, శేఖర్, నాగేశ్వరరావు, రాములు ఉన్నారు.



కామేపల్లిలో..



తిరుమలాయపాలెంలో..



కూసుమంచిలో..